RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
శనివారం 30 ఆగస్టు 2025





## అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడిరది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడిరచడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.



## అభిమాని పట్ల చిరు ఆప్యాయత

### ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ

మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అయితే రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు- తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయ బద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా, తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు – నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టుతో పాటు-, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు- సమాచారం.



## శివాజీ మూవీలో అందుకే విలన్‌గా నటించలేదు: సత్యరాజ్

తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం శివాజీ. కమర్శియల్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విలన్‌గా సుమన్ నటించాడు. అయితే ఈ సినిమాలో విలన్ పాత్రకి మొదటగా సత్యరాజ్‌ని అనుకున్న విషయం తెలిసిందే. కానీ అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ నుంచి సత్యరాజ్ తప్పుకున్నాడు. దీంతో మీడియాలో రజనీకి, సత్యరాజ్‌కి గొడవ అయ్యిందని అందుకే ఈ సినిమా చేయడానికి సత్య రాజ్ ఒప్పుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే దాదాపు 18 ఏండ్ల తర్వాత ఈ వివాదంపై తాజాగా స్పందించాడు నటుడు సత్యరాజ్. తాను శివాజీ సినిమా ఎందుకు చేయలేదు అనే కారణాన్ని వెల్లడిరచాడు. శివాజీ సినిమా నేను ఒప్పుకోకపోవ డానికి బలమైన కారణముంది. నా కెరీర్ అప్పుడప్పుడే మొదలైంది. అప్పుడే హీరోగా నటించడం గుర్తింపు రావడం జరుగుతుంది. ఆ సమయంలో శంకర్ నా దగ్గరికి వచ్చి విలన్ రోల్ ఆఫర్ చేశాడు.
నేను అప్పుడు విలన్‌గా అంగీకరించి ఉంటే తర్వాత నాకు అన్ని విలన్ పాత్రలే దొరికేవి. అందుకే శంకర్ ఇచ్చిన ఆఫర్‌ని రిజెక్ట్ చేశాను. అయితే నేను రిజెక్ట్ చేసిన అనంతరం మీడియాలో చాలా రూమర్లు వచ్చాయి. కానీ అవేవి నిజం కాదు. అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు. దాదాపు 38 ఏళ్ల తర్వాత రజనీ, సత్యరాజ్ కలిసి 'కూలీ' సినిమాలో నటించారు. ఈ సినిమాకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది.






## నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు.66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో.
శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఈ ఫీల్డ్‌లో కొత్తగా ట్రై చేయాలంటే నేనే' అంటూ నాగార్జున డైలాగ్ ఆకట్టుకుంటోంది. నాగ్ బర్త్ డే సందర్భంగా అయనకు సినీ రాజకీయ ప్రముఖులు,అభిమానులు విషెస్ తెలిపారు.

## డ్యూడ్ మూవీ నుంచి సాంగ్ విడుదల

'లవ్‌టుడే'తో తెలుగు ప్రేక్షకులనూ ఆకట్టుకున్న తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'డ్యూడ్'. టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండడం విశేషం. మమితా బైజు హీరోయిన్. కీర్తిస్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపావళికి సినిమాని విడుదల చేయనున్నారు. ప్రచారంలో భాగంగా తొలి పాటను రిలీజ్ చేశారు. సానపాటి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం అందించారు. స్వీయ సంగీత దర్శకత్వంలో సాయి అభ్యంకర్ పాడారు.




**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com